మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించాలి

**చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు: వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 7 ప్రభాతవార్త :** జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నేత కార్మికులతో కలిసి చేనేత దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో చేనేతరంగాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సోమవారం అధికారులు చేనేత వస్త్రాలను ధరించే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో ఉత్పత్తి చేసిన చేనేత చీరలను కలెక్టర్లతో ప్రదర్శనకు ఉంచే విధంగా సూచిస్తామని తెలిపారు. చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అన్ని పారిశ్రామిక సంఘం వెల్టూరు కు రూ. 20,04,410 ల పావుల వడ్డీ సబ్సిడీ చెక్కును అందజేశారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన కొత్తకోట విద్యార్థులకు, చేనేత కార్మికులకు ప్రశంసా పత్రాలు, మెమొంటో లతో సత్కరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పి.డి.డి ఆర్డీఓ ఉమాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, అడిషనల్ డి.ఆర్.డి.ఒ సెర్ప్ భీమయ్య, చేనేత కార్మికులు, గెలుపొందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చేనేత దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

# కృష్ణా బేసిన్‌లో జలకళ

శ్రీశైలం 10గేట్ల ద్వారా సాగర్‌కు విడుదలవుతున్న వరద



- ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నిరంతరంగా నీటి విడుదల
- జూరాల నుంచి 39గేట్లు శ్రీశైలానికి..
- శ్రీశైలం నుంచి 10గేట్ల ద్వారా సాగర్‌కు..
- కొనసాగుతున్న విద్యుదుత్పత్తి



శ్రీశైలంలో కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కృష్ణా బేసిన్‌లో వరద ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక ఎగువన ప్రాంతంలో కురుస్తున్న వర్షం కారణంగా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. జూరాల డ్యాంకు నిరంతరంగా వరద కొనసాగుతున్నది. బుధవారం జూరాల జలాశయానికి 2,70,000 క్యూసెక్కుల వరద చేరగా 39గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 2,68,937 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 21వేల660క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.850టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడయ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 717, ఆర్డీఎస్ కెనాల్‌కు 100, నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 2,93,269 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదైంది.

**ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో..**

కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు నిండుకుండల్లా మారాయి. ఆల్మట్టి డ్యాంకు 2,95,580 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 2,00,000 వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీట్టిమట్టం 519.60మీటర్లు,123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 517.76మీటర్లు, 94.365 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది. నారాయణపూర్‌కు 2,05,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 25గేట్ల ద్వారా 2,00,260 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 490.96మీటర్లు, 27.688టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

**నిండుకుండలా శ్రీశైలం**

శ్రీశైలం ప్రాజెక్టుకు నిరంతరంగా భారీగా వరద చేరుతున్నది. బుధవారం సాయంత్రం 6గంటలకు జూరాల స్పిల్ వే ద్వారా 2,66,172క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 21,402క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 44,790క్యూసెక్కులు శ్రీశైలానికి వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885అడుగులు, 215.807టీఎంసీలు కాగా ప్రస్తుతం 882.90అడుగులకు చేరగా 203.4290టీఎంసీలకు చేరింది. దీంతో ప్రాజెక్టు 10గేట్లను 12అడుగుల ఎత్తుకు తెరిచి సాగర్‌కు నీటి విడుదల చేశారు. ఏపీ పవర్ హౌస్‌కు 26,911, తెలంగాణ పవర్‌హౌజ్‌కు 37,857క్యూసెక్కుల నీటి విడుదల చేయగా గేట్ల ద్వారా దిగువకు 3,09,890 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది.



జూరాలలో నీటిమట్టం

**జడ్చర్ల మైనార్టీ గురుకుల విద్యార్థులకు..**

# ఫుడ్ పాయిజన్

- 40 మంది విద్యార్థులకు అస్వస్థత
- 9 మంది విద్యార్థులను ఆసుపత్రికి తరలింపు
- గురుకులానికి చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ విజయేంద్ర బోయి ఆరా.. సిబ్బందిపై ఆగ్రహం



విద్యార్థులను దవాఖానకు తరలిస్తున్న సిబ్బంది

**జడ్చర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ఫుడ్ పాయిజన్ తో 40మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, 9మంది విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించిన ఘటన జడ్చర్ల మున్సిపాలిటీ పరిది లోని నాగసాల వద్ద మైనార్టీ గురుకుల పాఠశా లలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠ శాలలో విద్యార్థులకు ఉదయం కిచిడితో అల్పాహా రాన్ని అందించారు. దీంతో విద్యార్థులు ఒక్కొక్క రుగా కడుపునొప్పితో బాధపడుతూ అస్వస్థతకు గురయ్యారు. మొత్తం 40 మందికి పైగా విద్యా ర్థులు అస్వస్థతకు గురై పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో వారిలో 9 మంది విద్యార్థులకు పరి స్థితి ఆందోళనకరంగా ఉందని జడ్చర్ల ప్రభుత్వా సుపత్రికి తరలించారు. కాగా మరికొంతమంది విద్యార్థులకు పాఠశాల వద్ద ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక చికిత్సను అందించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయేంద్ర బోయి, అడిష నల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్, డిఎంహెచ్ఓ పద్మజ, గురుకుల పాఠశాల వద్దకు చేరుకున్నారు. కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థి తిని నేరుగా పరిశీలించి వైద్యులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం హాస్టల్ వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించి అపరిశుభ్ర వాతావరణంతోపాటు హాస్టల్లో వఆహార పదార్థాలను తెలుసుకుని హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్లో అపరిశుభ్ర వాతావరణంతో పాటు ఆహార పదార్థాలు కూడా సరిగా లేకపోవడంపై సిబ్బంది తీరుపై చర్యలు తీసుకుంటామని అల్పాహారం తీసుకోవడం వల్లే అస్వస్థత ఏర్పడిందని, ప్రస్తుతం కొంతమంది విద్యార్థులకు హాస్టల్ వద్దే వైద్యుల పర్యవేక్షణలో చికిత్సను అందించడం జరుగుతుందని తెలిపారు. మరోవైపు ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులకు ఆసుపత్రిలో చికిత్సను అందించడం జరుగు తుం దని ముగ్గురు విద్యార్థులకు డిహైడ్రేషన్ కావడం తో బలహీనంగా ఉండడంతో ఫ్లూయిడ్స్ అంది స్తున్నామని మిగతా విద్యార్థులకు ప్రమాదం లేదని డిఎంహెచ్ఓ పద్మజ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మధ్యాహ్నం విద్యార్థులతో కలసి భోజనం చేసి భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజ య్య, డిప్యూటి డిఎంహెచ్ఓ శ్రీధర్‌రెడ్డి ఉన్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశా రు. హాస్టల్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడం వల్లే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పందిస్తూ ఇలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు మెరుగైన చికిత్స అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య జడ్చర్ల దవాఖానలో విద్యార్థులను పరామర్శించారు. ప్రభుత్వం విద్యాలయాలపై దృష్టి సారించాలని కోరారు.



గురుకులంలో ఆహారాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

# దోమల నివారణకు చర్యలు

- ఊరికి ఇరువైపులా మొక్కలు నాటాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లంలో బోధించాలి
- రేవల్లి కస్తూర్బా పాఠశాలలో టీచర్‌గా మారిన కలెక్టర్ ఆదర్శ్ సురభి
- హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్



గంబుజీయా చేపలను వదులుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 7 ప్రభాతవార్త :** వర్షాకాలంలో దోమలు వ్యాప్తి కాకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. స్వచ్ఛదనం స్వచ్ఛదనంలో భాగంగా బుధవారం వనపర్తిలోని బాలానగర్ కుమ్మరికుంటలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి గంబుజియా చేపలను వదిలారు. దోమల లార్వాను ఆహారంగా తీసుకునే గంబు జియా చేపల్ని నిలువ మురుగు నీటిలో వదలాలని మున్సిపల్ కమిషనర్‌ను సూచించారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గోపాల్‌పేట మండల కూడలి రోడ్డుపక్కన మొక్కలు నాటిన కలెక్టర్ రోడ్డుకి ఇరువైపులా ఒకే రకమైన పెద్ద మొక్కలు నాటా లని, వాటిని సంరక్షించే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రేవల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ చెన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాలను సందర్శించారు. రూ.11.5 లక్షల వ్యయంతో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక వసతులు ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాలలో తాగునీరు కు ప్లాస్టిక్ నల్లాలు బిగించటం అవి అప్పటికే కొన్ని పాడైపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే స్టీల్ నల్లాలు పెట్టించాలని ఆదేశించారు. ప్రతి తరగతి గదిలో 4 ట్యూబ్ లైట్లు, 2 ఫ్యాన్‌లు పెట్టించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ ఒక చిన్న గణిత లెక్కను ఇచ్చి పరిష్కరించమని విద్యార్థులను సూచించారు. ఇచ్చిన చిన్న లెక్కను పరిష్కరించనందున కలెక్టర్ ఎంఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవల్లి మండలం కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలెక్టర్ కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాలకు వెళ్లే దారికి సి.సి రోడ్డు, భవనం ముందు గ్రౌండ్ లేవలింగ్ స్ట్రీట్ లైట్లు, డ్రైన్ వాటర్ బయటికి వెళ్ళడానికి కాలువ, లైట్లు, సి.సి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ డి.ఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. వంట గది, డైనింగ్ హాల్ ను పరిశీలించారు.

**ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్**

కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గణితం లెక్కను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా, జీవితాంతం గుర్తిండిపోయే విధంగా బోధించారు. విద్యా సామర్థ్యాలను తెలుసుకున్న కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. రిజిస్టర్‌లు పరిశీలించి గదులు, పరిసరాలు పరిశీలించారు. పనికిరాని చెత్త, పరిసరాలు శుభ్రం చేయించాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. డాక్టర్లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వనపర్తి ప్రత్యేక అధికారి యాదయ్య, వైద్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి, రేవల్లి తహశీల్దార్ కే. లక్ష్మి దేవి, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీరాజ్ శ్రీనివాసులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల నుంచి

## గోపాల్‌పేట..

వనపర్తి పట్టణంలోని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెడికల్ కాలేజ్ నుంచి గోపాల్‌పేట వరకు ఎమ్మెల్యే మేఘారెడ్డి లోకల్ సిటీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ నుంచి గోపాల్‌పేట వరకు ఎమ్మెల్యే బస్సు నడిపి అందరినీ ఆశ్చర్యపర్చారు.

**– వనపర్తి ప్రతినిధి, ఆగస్టు, 7 ప్రభాతవార్త**



# రుణమాఫీలో ఐఓబి ఆదర్శంగా ఉండాలి

- మేనేజర్‌కు మంత్రి జూపల్లి ఆదేశం



మంత్రి తుమ్మలతో ఫోన్లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

**వీపనగండ్ల, ఆగష్టు 7 ప్రభాతవార్త :** వీపనగండ్ల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో రైతులు తీసుకున్న రుణ ఖాతాలు మాఫీ కావలసినవి 2018 డిసెంబర్ 9 నుంచి 2023 డిసెంబర్ 9వరకు రూ.36 కోట్ల 60 లక్షలు ఉన్నదని బ్యాంకు మేనేజర్ రవీందర్ బాబు మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలియజేశారు. బుధవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ప్రభుత్వము రుణమాఫీ చేసిన రైతు ఖాతాలు ఎన్ని ఉన్నాయి మొత్తం అమౌంట్ ఎంత రైతుల వివిధ సమస్యలపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశం పైన రైతుల ఫిర్యాదు మేరకు ఆయన మేనేజర్‌తో వివరాలు తెలుసుకున్నారు. మాఫీ కానీ రుణ ఖాతాలను వ్యవసాయ అధికారులు పరిశీలిస్తున్నారని అలాంటి పెండింగ్ ఖాతాలు ఏవైతే ఉన్నావో వాటి వివరాలను సేకరిస్తున్నారని మంత్రికి తెలియజేశారు. అదేవిధంగా లక్ష రూపాయలు రుణమాఫీ అన్ని బ్యాంకులలో ఇస్తున్న ఐఓబి లో మాత్రం ఇవ్వడం లేదని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని మేనేజర్ మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాల రీత్యా అవి బ్యాంకుకు రాలేదని వారంపది రోజుల్లో ఆ లిస్టు బ్యాంకుకు వస్తుందని మిగతా లక్ష నుండి లక్ష యాభై వేల వరకు రుణాల మాఫీ లిస్టు రావడం జరిగిందని తెలిపారు. అయితే మొత్తము లక్ష రూపాయల రుణమాఫీకి అర్హులైన రైతు అకౌంట్లు లక్ష వరకు అకౌంట్లు ఉన్న రైతులు 29,701, 50,000 రుణం ఉన్న రైతులు 1055, రెండు లక్షల రుణమాఫీకి అర్హులు ఉన్న రైతులు 525 ఉన్నారని తెలిపారు. లోన్లన్నీ కూడా రైతులు రెన్యువల్ చేసుకోకపోవడంతో అవి ఎన్‌పిఏ కింద ఉన్నాయని వివరించారు. ఈ విషయాన్నింటిని రీజనల్ మేనేజర్ ఐఓబి అంజన్ కుమార్ సహనా మిశ్రా నేరుగా వెళ్లి మాట్లాడడం జరుగుతుందన్నారు. ఏమైనా సమస్యలుంటే రైతులకు ఇబ్బంది పెట్టకుండా సావధానంగా విషయం చెప్పి రుణమాఫీకి సంబంధించిన అర్హుల లిస్టును తయారు చేయండి అని ఏవైనా పెండింగ్లో ఉంటే పంపని రైతుల లిస్ట్ కూడా తమకు అందించాలని మేనేజర్‌ను ఆదేశించారు. అంతేకాక బ్యాంకులో లక్ష రూపాయలు రుణమాఫీకి సంబంధించి సాంకేతిక సమస్య ఉన్నట్లు దాని విషయాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించడం కోసం వ్యవసాయ అధికారులతో లిస్టు తయారు చేయమని చెప్పడం జరిగిందని ఆయన జూపల్లికి తీసుకువచ్చారు. అనంతరం రైతులతో జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బ్యాంకులో ఎలాంటి పెండింగులు లేకుండా రుణాలు పూర్తి చేసుకోవాల్సినటువంటి బాధ్యత రైతులపై ఉన్నదని దాన్ని రైతులు గుర్తించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ పెండింగులో ఉన్న రైతులు మొత్తం కూడా ఏడు గ్రామాల బ్యాంకు కింద ఉన్న వాటి లిస్టును కూడా తయారుచేయాలని ఆయనకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట రైతులతో పాటు నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, పాము రాజశేఖర్ ,రవీందర్ రెడ్డి,నక్క విష్ణు, సుదర్శన్ రెడ్డి, సంగినేనిపల్లి ఎంపీటీసీ, ఇంద్రకంటి వెంకటేష్, బాల్‌రెడ్డి, వెంకటేష్, అలియాస్ చక్రి, సగనమోని వెంకటస్వామి, అలియాస్ వైఎస్ వంగల వెంకటరెడ్డి, మహేష్ నాయుడు, బాలపీరు యాదవ్, తిరుపతయ్య రంగవరం పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి

- యువత చేనేత వస్త్రాలను ధరించాలి
- గద్వాల కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల ప్రతినిధి, ఆగష్టు 7 ప్రభాతవార్త:** యువత చేనేత వస్త్రాలను ధరించి, సాంస్కృతిక వారసత్వ సంపదను, చేనేత రంగాన్ని ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మం దిరంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్ర మంలో భాగంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహ న్‌రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం అంబేద్కర్ చౌక్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, కళాకారుల బృందంతో కలిసి ర్యాలీ నిర్వ హించారు. చేనేత వస్త్రాలు దరిస్తామని, అందరూ ధరించేటట్లు కృషి చేస్తామని వారసత్వ కళారంగాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డిగ్రీ జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఫ్యాషన్ షో ద్వారా చేనేత వస్త్రాలు ధరించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవర్ లూమ్ కంటే చేతి పనితో చేసే హ్యాం డ్లూమ్ ఎంతో గొప్పదని, గద్వాల చేనేత చీరలంటే ఎంతో ఖ్యాతి ఉందని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సంద ర్భంగా ర్యాలీ నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశం చేనేత కార్మికుల యొక్క నైపుణ్యాన్ని ప్రజలకు చాటి చెబుతూ ప్రతి ఒక్కరు చేనేత చీరలను ధరించేటట్లు ప్రోత్సాహించాలని అన్నారు. గద్వాల చీరల యొక్క గొప్పతనాన్ని కలెక్టర్ వివరిం చారు. గద్వాల్ చేనేత వస్త్రాలను అమెజాన్, ఫ్లిప్ కార్డు, మిత్రాలంటే ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ చేసి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. చక్కని అభినయంతో సాంప్రదాయకంగా చేనేత వస్త్రాలను ధరించి ఫ్యాషన్ షో నిర్వహించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే గద్వాల చీర అంటే ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. గద్వాల చేనేత చీరలు భౌగోళిక గుర్తింపు పొందిందన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చేనేత పార్కు ఏర్పాటు చేయుటకు తమ వంతు కృషి చేస్తామన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా సహకరిస్తామన్నారు. గద్వాల చీరల ఖ్యాతిని ఇంకా పెంచాలని ఫ్యాషన్ షో తదితర ఆకర్షణీయమైన కార్యక్రమాలు చేయడం వల్ల గద్వాల చీరలకు మరింత ఖ్యాతి పెరుగుతుందని అన్నారు. ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థులను అభినందనలు తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ సంతోష్

అనంతరం చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన చేనేత కార్మికులను, ఫ్యాషన్ షోలో పాల్గొన్న విద్యార్థినిలను, వివిధ పాఠశాలలు కళాశాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, బ్యాంకర్లకు ఈ సందర్భంగా మేమొంటో, సర్టిఫికెట్లతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులకు పావల వడ్డీ రుణాల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ అధికారి గోవిందయ్య, గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామలింగేశ్వర కామ్లే, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం...

### ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** పేద బడుగు, బలహీన వర్గాలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేవారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో శాశ్వత పథకాలను ప్రవేశపెట్టడం, వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడం ఒక కాంగ్రెస్ పార్టీకకే సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే అనేక గ్యారెంటీలకు బడ్జెట్‌లో నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సీఎం సహాయ నిధి చెక్కులను దుర్వినియోగం చేయకుండా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీంద్ర, నిజాం కావలి శ్రీను, పద్మమ్మ, వైస్ ఎంపీపీ నిర్మల, మండల మహిళా అధ్యక్షురాలు భార్గవి, మాజీ ఎంపీటీసీ రమణారావు తదితరులు ఉన్నారు.



## తల్లి పాలతో పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి..

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం

**కల్వకుర్తి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** అప్పుడే పుట్టిన పిల్లలతో పాటు 2 సంవత్సరాల పిల్లల వరకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని, తల్లి పాలతో పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతోందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం అన్నారు. బుధవారం కల్వకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింత తల్లులకు మరియు గర్భిణీలకు తల్లిపాల యొక్క అవశ్యకత, తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలకు మరియు తల్లులకు కలిగేలా లాభాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు అత్యంత పవిత్రంగా స్వచ్ఛగా కల్మషం లేకుండా పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 2 సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించడం వల్ల పిల్లల్లో మెదడు చాలా చురుకుగా ఉండటం ఉబకాయం లాంటివి లేకుండా విరోచనాలు, నిమోనియాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్యులు రాములు, యశోద, అన్నపూర్ణ, వసంత, సుష్మా, పాండురంగ, షకీల్, ఉదయ్, విష్ణు, విజయ్‌కుమార్, స్వప్నలతో పాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.




## స్వచ్ఛదనం పచ్చదనం ద్వారా వ్యాధులు దూరం

**అమరచింత ఆగష్టు 7 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై సీజన్ వ్యాధులను దూరంగా ఉంచుదామని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప అన్నారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ముడవరోజు స్వచ్ఛదనం పచ్చదన కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఆయా వార్డులలో రోడ్లపై పడిన గుంతలను మట్టితో పూడ్చారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మెయిన్ రోడ్డు పక్కల మొలసిన పిచ్చి మొక్కలను తొలగించారు. పిచ్చి మొక్కలను తొలగించిన దగ్గర అధికారులు ముగ్గులు వేసి పూలతో అలంకరించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ,మున్సిపల్ కమిషనర్ తో పాటు అంగన్వాడి టీచర్లు ,ఆర్పీలు, ఆశ వర్కర్లు ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలు పిల్లలకు అమృతం లాంటివి..

### ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నర్మదా

**అమరచింత ఆగష్టు 7 ప్రభాతవార్త:** పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాలు పిల్లలకు అమృతం లాంటివని ఐసిడి ఎస్ సూపర్‌వైజర్ నర్మదా అన్నారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని రెండవ అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో త ల్లిపాల వా రో త్స వా ల ం నిర్వహించా రు. అలాగే అంగన్‌వాడి కేంద్రం దగ్గ ర ముగ్గులు వేసి అలంకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తున్నామని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె వారిని కోరారు. అలాగే అంగన్‌వాడి కేంద్రాలలో గర్భిణీలకు ప్రతివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని గర్భిణీలు, బాలింతలు వైద్య పరీక్షలు చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే గర్భిణీలు బాలింతలు ఆరోగ్యం కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు ఆకుకూరగాయలు, గ్రుడ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుభద్ర ఆదిలక్ష్మి, అంగన్‌వాడి టీచర్లు నాగేంద్రమ్మ, రేణుకలత, వజ్రమ్మ, బాలేశ్వరి, వెంకటేశ్వరమ్మ, కమల, రాధిక, శశికళ,వీరితో పాటు ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## నేడు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 07 ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, వెంకటేష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీస వేతనం రూ. 18 వేలు, పర్మినెంట్ చేస్తామన్న హామీని, కేటగిరిలుగా విభజిస్తామని చెప్పిన మాటలు అమలు పరచాలని, పిఆర్సీలో గ్రామ పంచాయతీ కార్మికులను చేర్చాలని, ప్రమాద భీమా రూ. 10 లక్షలు చేయాలని, అంత్యక్రియలకు 30 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని తదితర డిమాండ్లతో మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని పంచాయతీల కార్మికుల విధులను బహిష్కరించి ఎంపిడిఓ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కొత్తకోట ఆగష్టు 7 ప్రభాతవార్త :** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 8వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలో ఒకరోజు సమ్మెను గ్రామపంచయతీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్ కోరారు. బుధవారం మండల పరిధిలోని అమడబాకుల గ్రామంలో గ్రామ కార్యదర్శి వెంకటేష్ గౌడ్ కు ఒక్కరోజు సమ్మె సందర్భంగా వినతిపత్రం అందజేశారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని జీఓ నెంబరు 51 ని సవరించాలి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు గ్యారెంటీ కేటాయించాలని పి ఆర్ సి లో అర్హులుగా గుర్తించాలని కోరారు. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10లక్షలు నష్టపరిహారం సహజ మరణానికి ఐదు లక్షలు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. పిఎఫ్ఈఎస్ఐ ప్రమాద బీమా రిటర్మెంట్ బెనిఫిట్ ను అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నాగేష్,భాస్కర్, శ్యాంసుందర్, డి సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చదనంతోనే ప్రజల ఆరోగ్యం

**- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్.. - భూత్పూర్,పోతులమడుగులలో పర్యటించిన ఎమ్మెల్యే**



పోతులమడుగులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్



జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో మొక్కను నాటిన ఎమ్మెల్యే



పోతులమడుగులో మురుగునీటి కాల్వల్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**భూత్పూర్,ఆగస్టు 7,ప్రభాతవార్త :** పచ్చదనం..పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి (జీఎంఆర్) అన్నారు.గ్రామాలు,పట్టణాలలో ప్రభుత్వ పరంగా ఈ నెల 5నుంచి ఐదు రోజులపాటు నిర్వ హిస్తున్న స్వచ్ఛదనం.. పచ్చదనంలో భాగంగా ఎమ్మెల్యే జీఎంఆర్ బుధవారం భూత్పూర్ పట్టణంలోని 9వ వార్డుతో పాటు మండలంలోని పోతులమడుగులో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.భూత్పూర్ మున్సిపల్ తొమ్మిదో వార్డు బీసీ కాలనీలో పచ్చదనం,స్వచ్ఛదనం,పరిశుభ్రత పేరి వార్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ సీఎం రిలీఫ్ చెక్కులు,కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గ్రామాలు,పట్టణాలలో పరిశుభ్రత పాటించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటూ దేశానికి సౌభాగ్యాన్ని కలుగజేస్తారన్నారు. పచ్చదనం, పరిశుభ్రత పెంపు లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, స్వచ్ఛమైన వాతావరణాన్ని ప్రజలు భావితరాలకు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ బృహత్తర కార్యక్రమాల్లో ప్రజలు,యువతీయువకులు, విద్యార్థులు పాల్గొనాలని ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) కోరారు.ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వనమహోత్సవం,స్వచ్ఛ దనం, పచ్చదనం లాంటి ఎన్నో కార్య క్రమాలు నిర్వహిస్తోందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద,పాఠశాలల చుట్టు ప్రక్కల,పొలాల వద్ద,ఖాళీ స్థలాల్లో,రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని పోతులమడుగు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండ చూసుకోవాలని,ప్రతి ఒక్కరూ ఫ్రైడేను డ్రైడేగా పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి ఇతర నాయకులు లిక్కి విజయ్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,హరియా నాయక్,గడ్డం ఎల్లప్ప,ప్రతాప్‌రెడ్డి,పవన్,బజార్ పరుశురాం,కోట్ల కిష్టయ్య,దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి,తమన్నగౌడ్,రాంరెడ్డి పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసే వరకు పోరాడుతాం

**గద్వాల ఆగష్టు 7 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని లక్కీడిప్ ద్వారా ఎంపికైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసేంతవరకు పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి లబ్ధిదారులతో కలిసి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సుమారుగా 10 ఎకరాల ప్రభుత్వ విలువైన భూమి సుమారుగా 68 కోట్లకు పైగా ప్రజాధనం వెచ్చించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు నిర్మించారని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి సంవత్సరం పూర్తి ఐనప్పటికీ, ఇప్పటివరకు లబ్దిదారులకు ఎందుకు అందజేయడం లేదని ప్రశ్నించారు. 1300 కుటుంబాలు 5200 మంది ప్రజల జీవితాలని రోడ్డు పై వేయడం సరికాదన్నారు. ఇప్పటికే గోనుపాడు దగ్గర నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరాయని, సంఘాల చెరువు దగ్గర ఉన్న ఇళ్లను కూడా అటువంటి స్థితికి తీసుకురావాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. పేదల ఇళ్ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారని, కొంతమంది లబ్ధిదారులు మరణించారని, వారి ఆక్రందనలు చూసైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల మనసులు కరగాలని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, అద్దె నివాసాలలో, కూలిపోయిన ఇళ్లల్లో నివసిస్తూ, అష్ట కష్టాలు పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి మరి అద్దె ఇళ్లల్లో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. గత సంవత్సర కాలం నుండి లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక ప్రజల చుట్టూ తిరిగి విసిగి వేశారని, బాధను అర్థం చేసుకొని వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. యాచిస్తేనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామనే భూస్వామ్య మనస్తత్వం కలిగిన ప్రజాప్రతినిధుల వల్ల సమస్యలు పరిష్కారం కావని, లబ్ధిదారులు ప్రజా పోరాటాలు ఉద్యమాల ద్వారానే రెండు పడక గదుల ఇళ్లను సాధించుకోగలవని అన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఇలా పంపిణీకి నెల వరకు సమయం ఇద్దామని , అప్పటికి పంపిణీ చేయకపోతే లబ్ధిదారులందరినీతో సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందజేయగా ఫైల్ ను పంపించామని జిల్లా ఇన్చార్జి మంత్రి సంతకం చేయగానే పంపిణీకి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకుల వెంకటరాజా, ఎల్లప్ప, రాజేష్ , నరేందర్, పట్టణంలోని వివిధ వార్డుల నుండి లబ్ధిదారులు హాజరయ్యారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నా సిపిఎం నాయకులు, లబ్ధిదారులు

# హర్ ఘర్ తిరంగా అభియాన్ విజయవంతం చేయాలి

**గద్వాల ఆగష్టు 7 ప్రభాతవార్త:** హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమాన్ని గద్వాల జిల్లాలోని ఈనెల 8,9 తేదీలలో అన్ని మండల సన్నాహక సమావేశాలు బిజెపి నాయకులను కలుపుకుని పూర్తి చేయాలని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ నెల 10,11 వ తేదీలలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు శుద్ధి, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండలంలో విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించాలని అన్నారు. 12,13 తేదీలలో ప్రతి మండలంలో మున్సిపాలిటీ కేంద్రాలలో అసెంబ్లీ స్థాయిలో యువమోర్చా ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించాలని అన్ని బిజెపి మోర్చాలు పాల్గొనాలని అన్నారు. 12వ తేదిన జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీల ర్యాలీ నిర్వహించాలన్నారు. 13వ తేదిన రాష్ట్ర జిల్లా కేంద్రాల్లో ప్రముఖులను ఒకచోట చేర్చి సామూహికంగా జాతీయ గీతం ఆలపించాలన్నారు. 14వ తేదిన విభజన గాయాల స్మారక దినం, భారతదేశ విభజన ఘోరమైన కోతలతో ప్రజలు ప్రాణాల అరచేత పట్టుకుని ఇల్లు, వాకిలి వదిలి వెళ్లిన సందర్భంగా జిల్లాలోని ఒక హాల్ మీటింగులో సమావేశం ఉంటుందన్నారు. ఆగష్టు 15వ తేదిన ప్రతి మండలంలో జరిగే జెండా వందన కార్యక్రమాలలో ప్రతి కార్యకర్త పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎక్బొటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మళ్లెం దొడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లాఓబిసి మోర్చా అధ్యక్షుడు దేవదాస్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యాక్షురాలు బండల పద్మావతి, కౌన్సిలర్లు రజక జయశ్రీ, కుమ్మరి శ్రీనివాసులు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిరుమల్, మహిళ మోర్చా భారతి, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.



తిరంగా జెండాలతో బిజెపి నాయకులు

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ఆగష్టు7 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో గట్టు మండల పరిధిలోని తప్పెట్లమోర్సు, గోర్లఖాన్ దొడ్డి గ్రామాలకి చెందిన అమీన బీ భర్త సమీ ఉల్లా 11500, ఈరన్న గౌడ్ తండ్రి మౌలాలి గౌడ్ 7500 రూపాయలు చెక్కులను చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, వాసు, తిమ్మప్ప, కొత్త గణేష్, పూడూరుచిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత ప్రత్యేక అధికారి వెల్లడి

**ఆత్మకూరు ఆగష్టు 7 ప్రభాతవార్త:** సమాజంలో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి తాసిల్దార్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు మండలంలోని మూలమల్ల గ్రామ సమీపంలో గల రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకుని ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటే విధంగా ముందుకు రావాలని నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు మనమే విధిగా కృషి చేయాలని ఆయన అన్నారు. కాలుష్యరాహిత సమాజం ద్వారానే భవిష్యత్తు తరాలకు ఆరోగ్యమైన జీవితాన్ని అందించిన వారమవుతామని ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మన్న, సింగిల్ విండో డైరెక్టర్ సహదేవుడు, వివిధ శాఖలకు చెందిన సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రత్యేక అధికారి రాజు

## చేనేత కార్మికులకు సన్మానం చేసిన బిజెపి మహిళా నేతలు



**గద్వాల ఆగష్టు 7 ప్రభాతవార్త :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గద్వాలలో చేనేత కార్మికులకు బిజెపి మహిళా నాయకులు బుధవారం ఘనంగా సన్మానం చేశారు. బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా పిలుపుమేరకు , జాతీయ ఉపాధ్యక్షులు, పాలమూరు ఎంపీ డీ.కే. అరుణ సూచన మేరకు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, మాజీ చైర్మన్ కృష్ణవేణి, ఆధ్వర్యంలో గద్వాల పట్టణం లోని రాఘవేంద్ర కాలనీలో చేనేత కార్మికులను సన్మానించారు. అలాగే చేనేత వస్త్రాలను ప్రోత్సాహించడానికి చేనేత వస్త్రాలు కొనుగోలు చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళమోర్చ ఉపాధ్యాక్షురాలు బండల పద్మావతి, కౌన్సిలర్ జయశ్రీ, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం ద్వారా అంటూ వ్యాధుల నివారణ

**ఆత్మకూరు ఆగష్టు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా అంటూ వ్యాధుల నివారణను చేపట్టవచ్చని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు అయిన బుధవారం ఆత్మకూరు పట్టణంలోని పలు వార్డులలో అధికారులు సిబ్బంది పర్యటించి పరిశుభ్రతకు సంబంధించిన పనులు చేపట్టారు. పట్టణంలోని మూడవ వార్డులో మురుగు కాలువలను శుభ్రం చేయడం పురవీధుల గుండా రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగించడం వంటి పనులు విధిగా నిర్వహించారు. అంతేకాకుండా ప్రజలకు సరఫరా చేసే మంచినీటి బోర్ల వద్ద బ్లీచింగు పౌడర్ చల్లి మురుగునీటిని తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. మూడవ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ వార్డు కౌన్సిలర్ రసీదీ కుమార్ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా ప్రస్తుత వర్షాకాల సీజన్లో అంటువ్యాధులను నిర్మూలించగలమని ఇందుకుగాను ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



మురుగునీటిని తొలగిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ సిబ్బంది

# ప్రభుత్వ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవం

**గద్వాల టౌన్ ఆగష్టు 7 ప్రభాతవార్త:** గద్వాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆగష్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీరన్న మాట్లాడుతూ చేనేత వస్త్రధారణ భారతీయ సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అందరూ చేనేత వస్త్రాలను ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చేనేత వస్త్రాలను కొనుగోలు మహిళా సాధికారతకు ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికులను ప్రోత్సాహించాలని తెలిపారు. తెలంగాణలో చేనేతకు ఘనమైన చరిత్ర ఉందని, చేనేత రంగంపై ఆధారపడి వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని పేర్కొన్నారు. చేనేత కార్మికులు పోటీతత్వం అలవర్చుకోవాలని అన్నారు. కొత్త నైపుణ్యాన్ని అలవర్చుకుని వస్త్రాలు తయారు చేయాలన్నారు. అగ్గిపెట్టెలో పట్టే చీరను నేయడం చేనేత కార్మికుల గొప్పతనమని పేర్కొన్నారు. ప్రజలు నూలు వస్త్రాలు ధరించడం వలన ఆరోగ్యం, ఆనందం, చల్లదనం లభిస్తుందన్నారు. అనంతరం ఈ సందర్భంగా చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




చేనేత వస్త్రాలు ధరించిన విద్యార్థులు

## సంగంబండ మూడు గేట్ల ఎత్తివేత



సంగంబండ గేట్లు ఎత్తిన తర్వాత పరిశీలిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:** మండలంలోని సంగంబండ వద్ద గల చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మూడు గేట్లను బుధవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎత్తి, దిగువకు నీటిని వదిలారు. రిజర్వాయర్‌కు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు రావడంతో మూడు గేట్లను ఎత్తివేశారు. రిజర్వాయర్ దిగువన పెద్ద వాగు పరిసరాల్లో గల గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఎవరైన కూడావరద నీటిలోకి వెళ్లకూడదని, వాగులు, వంకలు దాట కుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి జి.లక్ష్మా రెడ్డి, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, డిఈఈ సురేష్, ఏఈఈ హమీద్ నాయకులు గణేష్, కృష్ణారెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు కాలువకు గండి

● నీట మునిగిన వరి పంట పొలాలు



గొలుసుకట్టు చెరువుకు గండిపడిన దృశ్యం

**చిన్నచింతకుంట, ఆగస్టు07 ప్రభాతవార్త:** అకాల వర్షాల కారణంగా గొలుసుకట్టు కాలువలు నీటి ఒత్తిడి కారణంగా కోతకు గురవుతున్నాయి. తాజాగా మంగళవారం నుంచి కురుస్తున్న ముసురు వర్షాలకు మండల కేంద్రంలోని ఊరచెరువు నుండి మద్దూరు చెరువుకు సాగునీరు వెళ్లే గొలుసు కట్టు కాలువ నీటి ఒత్తిడి కారణంగా కాల్వగట్టుపై నుంచి పక్కనే ఉన్న కుమ్మరి చంద్రన్నతో పాటు మరో ఇద్దరు రైతుల వరి పొలాల్లోకి సాగునీరు రావడంతో నీట మునిగాయి. సాగునీటి ఒత్తిడి కారణంగా గొలుసుకట్టు కాలువ కోతకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. గొలుసుకట్టు కాలువల మరమ్మతులపై నీటి పారుదల శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## వర్షాలకు కూలిన మట్టిమిద్దె



వర్షాలకు కూలిన మట్టిమిద్దె

**బిజినపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో వరుసగా కురుస్తున్న వర్షాలకు మట్టిమిద్దె కూలింది. ప్రమాదం జరిగిన ఉదయం వేళ ఇంట్లో అందరూ ఆరు బయట చాయ్ తాగుతూ కొందరు బ్రష్ చేస్తుండగా ఒక్కసారిగా ఇల్లు కుప్పకూలినట్లు బాధితుడు నజీర్ తెలిపాడు. గత కొన్ని రోజులుగా ఇల్లు ప్రమాదంలో ఉందని తెలిసి కూడా ఆర్థిక ఇబ్బందుల్లో అదే ఇంట్లో జీవనం కొనసాగించాల్సి వచ్చిందని తెలిపాడు. దేవుడి దయతో ప్రమా దం జరిగిన సమయంలో తనతోపాటు తల్లి సుల్తానాబేగం కూతురు కొడుకు మనుమరాలు కుటుంబ సభ్యులందరూ ఇంటి బయట ఉండడంతో ప్రాణాలతో బయటపడ్డట్లు వాపోయాడు. ఇంట్లో ఉన్న మూడు గదులు ఒక్కసారిగా కుప్పకూలి వస్తు సామాగ్రి అంతా మట్టిలో కలిసిపోయాయని వాపోయాడు. ఇంట్లో ఉన్న మూడు గదులు ఒక్కసారిగా కుప్పకూలి వస్తుసామాగ్రి అంత మట్టిలో కలిసిపోయాయని వాపోయాడు. బాధిత కుటుంబానికి డీలర్ రాజేష్, విష్ణువర్ధన్‌రెడ్డి పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## పశువులను రోగాల బారిన పడకుండా చూడాలి

**బిజినేపల్లి, ఆగస్టు 07 ప్రభాత వార్త:** ప్రస్తుత వర్షాలకు చిగురిస్తున్న గడ్డి మొలకలకు పశువులు, గొర్రెలు, మేక లు రోగాల బారిన పడకుండా రైతులకు, గొర్రెల పెంపకం దారులకు అవగాహన కల్పించాలని పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి డా.జి.వి రమేష్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన బుధవారం బిజినేపల్లి పశువైద్య శాల, మంగనూరు సబ్ సెంటర్, లట్టుపల్లి పాలెం సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. మంగనూరు పరిధిలోని అన్ని గొర్రెలకు నీలి నాలుక టీకాలు వేయించాలి, రైతులు పశుగ్రాసాలను సాగు చేయాలని జిల్లాలో పశుసంపద పెంపొందించాలని తెలిపారు. ఆయన వెంట పాలెం డాక్టర్ పవన్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్లు పి.శ్రావణి, జ్యోతి, అజీమ్, ఓఎస్‌లు అన్వర్, ఖాదర్, గోపాల్‌మిత్ర, వెంకటస్వామి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

**లింగాల, ఆగస్టు 07 ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఓ ఆంజనేయులు పరిశీలించారు. బుధవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట ఉన్న అధికారులు, విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూశారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం, పచ్చదనం 3వరోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అప్పాయిపల్లి, లింగాల, ఎంసి తండా గ్రామాలలో పాల్గొని మొక్కలు నాటటం, పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలనుతొలగించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశిం చారు. అనంతరం ఎంసి తండాలో పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, చంద్రశేఖర్, ఏపిఓ హిమాంలీ, ఈసి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 34 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు

- ఎంవీఎస్ కళాశాలలో ఉద్యోగ మేళా విజయవంతం : ప్రిన్సిపాల్ పద్మావతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు7, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళా విజయవంతమైందని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతీ తెలిపారు. మేళాలో ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, బెల్‌స్టార్ మైక్రోసాఫ్ట్ లిమిటెడ్, ఎన్ఎఫ్‌సీ కన్సల్టెన్సీ, ఫ్యూచర్ ప్రాపర్టీ, సర్వగ్రామ్ నాన్ బ్యాంకింగ్ లిమిటెడ్, టెక్ మహీంద్ర, ముత్తూట్ ఫైనాన్స్, స్పందన, టీం లీజ్ వంటి కార్పొరేట్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించాయన్నారు. ఎంవీఎస్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మేళాకు మహబూబ్‌నగర్‌తోపాటు ఇతర జిల్లాల 197మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 34మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉద్యోగావకాశం కల్పించడం సంతోషంగా ఉందని ప్లేస్‌మెంట్ అధికారి జి రంగసూర్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌కేసీ మెంటర్ తేజస్విని, క్రిష్ణప్రియ పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

◆ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్ ◆ నవోదయలో అట్టహాసంగా ప్రారంభమైన క్రీడా సమ్మేళనం

**బిజినపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** నవోదయల విద్యాలయాల్లో విద్యతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో హర్షణీయమని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడా స్ఫూర్తిని సమ సమాజానికి చాటాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నవోదయ విద్యాలయాల క్రీడల సమ్మేళనం గురువారం వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల జవహర్ నవోదయ విద్యాలయాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు, వారి ప్రతినిధుల సమక్షంలో అతిథులు క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ జిల్లాల క్రీడా ప్రతినిధులు వారి వారి నవోదయ విద్యాలయాల జెండాలను ఒక్కటిగా చేర్చి క్రీడా ప్రతిజ్ఞను చేశారు. డా. రవి కుమార్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చూపించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రాథమిక దశనుండే క్రీడా స్ఫూర్తితో వృద్ధి చెందితేభవిష్యత్తులో వారి లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. విద్యతో ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరమన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ పి. భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ విద్యాలయ క్రీడ సమ్మేళన విశేషాలను, ఇక్కడ నిర్వహించే వాలీబాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ లాంటి అంశాలలో ఎంపికైనటువంటి ఉత్తమ క్రీడాకారులను రీజనల్ స్థాయికి పంపుతామని అన్నారు. క్రీడాజ్యోతి వెలిగించి అధికారికంగా సమ్మేళనాన్ని ప్రారంభించారు. వివిధ విభాగాలలో వివిధ స్థాయిలలో బాలురు, బాలికలను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. ఈ క్రీడల్లో దాదాపు 210 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఇక్కడ ఎంపికైన వారిలో కేరళలోని అలెప్పి, ఎపిలోని మార్కాపురం, గుంటూరులలో జరిగే రీజినల్ స్థాయికి పంపుతారు. సాయంత్రం వేళ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్అండ్‌బి డిఇరమాదేవి, ఉయ్యాలవాడ బాలికలగురుకుల పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్‌లలిత, ఆరోగ్యశాఖఅధికారి డి.కుమార్‌లు అతిథులుగా హాజరయ్యారు.



క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

**మల్దకల్, ఆగస్టు7, ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండలంలోని అమరవాయి ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవాయి ఉప కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది వారి విధి సమయాలు పని విధానాల గురించి, ఆన్‌లైన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై వివరణ, నమోదైన వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఏఎన్‌యం, ఆశాలు గ్రామీణ ప్రాంత గర్భిణులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు అయ్యేలా ప్రోత్సహించడం వారికి వైద్య పరీక్షలు చేయించడం ,బిడ్డ పుట్టాక వారికి సకాలంలో ఇచ్చే వ్యాధి నిరో ధక టీకాల వేయించలన్నారు. రక్తం తక్కువ ఉన్న గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఐరన్ మాత్రలు, పండ్లు కూరగాయలు, ఆకుకూరలు, గుడ్డు, పాలు ప్రోటీన్ సమృద్ధిగా ఉండే పోషకాహారం తీసుకునే విధంగా వారికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఏదైనా అసౌకర్యం లేదా అనారోగ్యం ఉన్నప్పుడు వెంటనే వైద్య సలహా తీసుకోవాలని వైద్యులు ఎల్లప్పుడు వారికి అందుబాటులో ఉండాలని తెలిపారు. గర్భిణీ, పిల్లలకు అందిస్తున్న టీకాలు వాటి యొక్క డోసులు, ముఖ్యంగ టీబి, డిప్తీరియా, టేటనస్ వంటి వ్యాధి నిరోధక టికా డోసేజల్ ఇస్తున్నట్లు గర్భిణులు వివరాలు సేకరించడం, వారికి అవసరమైనప్పుడు సహాయ సహకారాలందించడం, ఆసుపత్రికి తీసుకువెళ్లడం లాంటి పనులు చేస్తున్నట్లు ఏఎన్‌యం, ఆశాలు కలెక్టర్ కి వివరించారు .ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ సిద్దప్ప డాక్టర్ స్వరూపరాణి, జయమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాదవి, ఎ.ఎన్.యం కవిత, గౌసియా, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మల్దకల్ పిహెచ్‌సి సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

# పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి ఆగస్టు7 ప్రభాతవార్త:** జిల్లాలో స్యామ్ మ్యామ్ పిల్లలు లేకుండా ఉండేందుకు పౌష్టికాహారం తో పాటు సరైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సి.డి.పిఒలు, సూపర్వైజర్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సెక్టార్ వారీగా స్యామ్ మ్యామ్ పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆత్మకూరు సెక్టార్ స్యామ్ మ్యామ్ సంఖ్య ఎందుకు ఎక్కువ ఉన్నారని ప్రశ్నించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే గుడ్లు, పౌష్టికాహారం ఇతరులు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, ఎత్తుకి తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు లేకపోవడం వంటిరుగ్మతలను పారద్రోలాలని సూచించారు. అందుకు సరైన అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలు, పోషణ్ పక్వాడ వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే లో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. స్వంత అంగన్వాడీ భవనాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరుగుదోడ్లు, పెయింటింగ్, మరమ్మతులు వంటివి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చేసిన వాటికి బిల్లులు ఇవ్వాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మిబాయి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, డి.ఈలు, సి.డి.పి.ఒలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## వయనాడు వరద బాధితులకు సహాయనిధి సేకరణ



విరాళాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 07 ప్రభాతవార్త:** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కేరళ వయనాడు బాధితులకు బాసటగా నిలిచేందుకు విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరద బీభత్సం, కొండ చరియలు విరిగి సుమారుగా 470 మంది మరణించడం, వందలాది మంది ఆచూకీ దొరకక పోవడం, వేలాదిమంది నిరాశ్రయులు కావడం, రెండు గ్రామాలు విధ్వంసమై నేలమట్టం అయ్యాయని, నిరాశ్రయులకు క్షతగాత్రులకు గాయపడిన వారికి మానవతా దృక్పథంతో సహాయం అందించాలని సిఐటియు ఆల్ ఇండియా కమిటి పిలుపు మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలో సహాయనిధి సేకరించారు. సహాయ నిధికి ముడా మాజీ ఛైర్మన్ గంజి వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోనెల రాములు, వరద గాలన్న, పడాల వెంకటయ్య, దామాయిపల్లి వెంకటయ్య, బాబురెడ్డి, బాలయ్య తదితరులు సహాయనిధి సేకరణలోపాల్గొన్నారు. మొత్తం రూ.5400 విరాళాలు సేకరించినట్లు తెలిపారు. ప్రజలు ముందుకు వచ్చి మరింత సహకారం, విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్తకోటలో కాంగ్రెస్ నాయకుల సన్నాహక సమావేశం



**కొత్తకోట ఆగస్టు7 ప్రభాత వార్త:** కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం కాంగ్రెస్ నాయకులు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మదనాపురం మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా పల్లెపాగ ప్రశాంత్ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కోరారు. కొత్తకోట పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ నెల 11 ఉదయం 11:30 నిమిషాలకు మదనా పురం మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులుగా పల్లెపాగ ప్రశాంత్, ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగరపు బీచ్ పల్లి యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శులు ఎన్.జె.బోయేజ్, పాపయ్యగారి కృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి పిజె బాబు గొల్ల బాబన్న, కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జెఎం మీషెక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి లతీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం ఖాన్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సంద వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ వృద్ధాప్య వైద్య శిబిరం

**అడ్డాకుల, ఆగస్టు 07 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని హెల్త్ సెంటర్‌లో బుధవారం ఆయుష్మాన్ శాఖ ద్వారా వృద్ధాప్య క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు 55 సంవత్సరాలు పైబడిన వారికి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి డా. సురేష్ హాజరయ్యారు. క్యాంపుకు వచ్చిన పేషంట్లకు బిపి చెక్ చేసి డయాబెటిస్ కీళ్లనొప్పులు, నడుమునొప్పి, బాడీ చెకప్ చేయడం జరిగింది. మొత్తం ఈ క్యాంపులో 57 మంది వృద్ధాప్య రోగులు చెకప్ చేయించుకున్నారని డా.లావణ్య తెలిపారు. కార్యక్రమంలో ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డా. లావణ్య, పుష్ప, కిరణ్ పాల్గొన్నారు.

## లేగదూడను చంపిన తోడేలు

**బిజినపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** గంగారం అటవీ సరిహద్దు ప్రాంతంలోని వసురాం తండాలో మంగళవారం రాత్రి తోడేలు లేగ దూడను చంపి తిన్న సంఘటన చోటు చేసుకుంది. బాధిత రైతు రాత్లావత్ మన్యం తెలిపిన వివరాల మేరకు ఆవుతో పాటు దూడలను పొలం వద్ద కొట్టంలో కట్టేసి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. బుధవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి కొట్టంలో చూడగా లేగదూడ కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికిన సమాచారం దొరకలేదని చెప్పాడు. చివరికి జొన్న పంట పొలంలో నిర్జీవిగా పడిఉన్న లేగ దూడను చూసి గుర్తు తెలియని జంతువు దాడిచేసి చంపిందని పక్కనే ఆజంతువు పాదముద్రలు కనిపించడంతో సమాచారాన్ని ఫారెస్టు అధికారులకు తెలియజేశారు. సంఘటన స్థలాన్ని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ దేవరాజ్ సెక్షన్ ఆఫీసర్ చంటి బీట్ ఆఫీసర్ మోహన్ సందర్శించి లేగదూడను తోడేలు చంపి తిందని నిర్ధారించారు. బాధిత రైతుకు నష్టపరిహారం అందే విధంగా చూస్తామని ఫారెస్టు అధికారులు తెలిపారు.

## స్వచ్ఛదనం పచ్చదనంపై వ్యాసరచన పోటీలు

**మూసాపేట, ఆగస్టు 06 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛదనం పచ్చదనంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి పొందిన మూసాపేట పాఠశాల విద్యార్థులు హరికృష్ణ, ధనుష్‌లను అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఎన్నికల పోరు మొదలైంది

**గద్వాల ప్రతినిధి, ఆగష్టు 7, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని 18వ వార్డులో ఎన్నికల పోరు మొదలైంది ఒకే పార్టీకి చెందిన ముగ్గురు వ్యక్తులు ప్రజల మెప్పు పొందేందుకు రేయింబవళ్ళు కష్టపడుతున్నారు .ప్రస్తుత కౌన్సిలర్ నరహరి గౌడ్ తో పాటు మాల మానాడు జిల్లా అధ్యక్షుడు మాల శ్రీనివాసులు ,దివ్యాంగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు చంటిబాబుల మధ్య ఎన్నికల పోటీ మొదలైంది. అఅయితే వీరిలో నరహరి గౌడ్ బీఎస్ కేశవ్ వర్గం అని చంటిబాబు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి వర్గం అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు .మరి కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ బీఫామ్ ఎవరికి తక్కుతుందో వేచి చూడాల్సి ఉంది.

## వరద బాధితులకు విరాళాల సేకరణ

**మక్తల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:** కేరళలోని వయనాడ్‌లో ఇటీవల చోటు చేసుకున్న భారీ వరదలతో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలిచేందుకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ప్రజలు, వ్యాపారస్తుల నుంచి విరాళాలు సేకరించగా, త్వరలోనే బాధితుల సహాయనిధికి అందజేయనున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి, ఏరియా కమిటి కార్యదర్శి పి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు గోవింద రాజు, నాయకులు దేవప్ప, నయుమ్, నర్సింలు, ఆంజనేయులు, ఆదోని లక్ష్మణ్, తిమ్మప్ప, రాయప్ప, బి.శివ, అశోక్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మక్తల్, ఆగస్టు 07 ప్రభాతవార్త:** ప్రస్తుతం ముసురు వర్షాలు కురుస్తున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రజలంతా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి జాన్ సుధాకర్ అన్నారు. మక్తల్ మండలంలోని ఉప్పర్‌పల్లి, లింగంపల్లి, మాద్వార్ గ్రామాల్లో బుధవారం పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా అధికారుల బృందంతో కలిసి ఆయన పర్యటించారు. జనావాస ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అలాగే కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలన్నారు. అనంతరం పంచాయతీ సిబ్బందితో ప్రధాన వీధులను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, ఎంపిఓరహమతోద్దిన్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నాసాగర్‌లో ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**భూత్పూర్, ఆగస్టు7, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్వగ్రామం అన్నాసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల గతేడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏకశిలతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వర, రాజరాజేశ్వరి సహిత రాజ రాజశ్వరస్వామి, సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం బుధవారం అన్నాసాగర్‌లో వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల కుటుంబ సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసంఖ్యాక జనసందోహం నడుమ మాజీఎమ్మెల్యే ఆలదంపతులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు తూము శ్రీనివాస్‌రెడ్డి, మనెమోని సత్య నారాయణ, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, గడ్డం రాములు, వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ కృష్ణయ్యగౌడ్, మంగలి సత్తయ్యతో పాటు దేవరకద్ర నియోజక వర్గం నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## అబొడ్రాయి పండుగలో పాల్గొన ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, ఆగస్టు7, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని అన్నాసాగంలో బుధవారం బొడ్రాయి పండుగను గ్రామ స్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ పండుగ సంబురాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, తమన్నగౌడ్, హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కారు-బైక్ ఢీ : యువకుడికి తీవ్ర గాయాలు

**వెల్దండ, ఆగస్టు 07 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రం సమీపంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై గల నల్లాల బావి సమీపంలో కారు-ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు బుధవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... వంగూరు మండలం మాచినోనిపల్లి గ్రామానికి చెందిన ఆరెకంటి శివ తన వ్యక్తిగత పనులపై తన ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు వెళ్తుండగా, హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొనడంతో శివకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనస్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో యెన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకొని రాణించాలి

**వెల్దండ, ఆగస్టు07 ప్రభాతవార్త:** స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని అందులో యువకులు రాణించాలని వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్‌లు అన్నారు. మండల కేంద్రానికి చెందిన వినయ్ బైక్ రిపేర్ సెంటర్‌ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యువత ఉద్యోగాలపైనే కాకుండా స్వయం ఉపాధి రంగాలపై అసక్తి కనబరిచి రాణించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు క్యాసారపు వెంకటయ్య, పుల్లయ్య, వెంకటేష్, మల్లేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పోస్టల్ బీమాతో కుటుంబానికి ధీమా

**వెల్దండ, ఆగస్టు 07 ప్రభాతవార్త:** పోస్టల్ శాఖలో రూ.750లతో భీమా చేసుకొని కుటుంబానికి ధీమా కల్పించుకోవాలని పోస్టల్ డిపార్టమెంట్ షాద్‌నగర్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అన్నారు. వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో డార్క్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా తపాల శాఖ అందిస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పంచాయతీ సెక్రటరీ కుమార్, వెంకటేష్ ఉన్నారు.

### ఉచిత ఉపకరణాల నిర్ధారణ

## శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**తెల్కపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ బాల బాలికలు ఈనెల 12న సోమవారం సమగ్ర శిక్ష జిల్లా విద్యాశాఖ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా మండల విద్యాధికారి కార్యాలయం నాగం కర్నూల్‌లో నిర్వహించే ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి చంద్రుడునాయక్ బుధవారం తెలిపారు. దీనికి 0 నుండి 18 సంవత్సరాల వయసు గల శారీరక వైకల్యం, అంధత్వము, వినికిడి లోపం, మానసిక వైకల్యం, మస్తిష్క, పక్షపాతం గల దివ్యాంగ విద్యార్థులు మాత్రమే అర్హులని అన్నారు. ఈ శిబిరానికి హాజరయ్యే దివ్యాంగ విద్యార్థులు సదరం సర్టిఫికెట్, యుడిఐడి కార్డు, ఆధార్‌కార్డు, ఆదాయ ధృవపత్రము లేదా రేషన్‌కార్డు జిరాక్స్ పత్రాలు, రెండు ఫొటోలను వెంట తీసుకుని రావాలని సూచించారు. ఈ శిబిరంలో ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులను పరీక్షించి వారికి అవసరమైన ఉపకరణాలను ఎంపిక చేసి వాటిని త్వరలో ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఇతర పూర్తి వివరాలకు ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ కడుకుంట్ల రాజవర్ధన్‌రెడ్డి (9951432712), నాగిళ్ళ బాల్ నరసింహ (9912219075)లను సంప్రదించాలని వారు తెలిపారు.

## ఘనంగా జాతీయ చేనేత కార్మికులు దినోత్సవం

**అయిజ ఆగస్టు 7 ప్రభాతవార్త:** పట్టణంలోని చేనేత కార్మికులు జాతీయ చేనేత దినోత్సవన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వరా స్వామి గుడి దగ్గరి నుండి ర్యాలీ నిర్వహించి మహాత్మాగాంధీ విగ్రహానికి మాల వేసి అక్కడి నుండి పాత బస్టాండ్ మీదుగా వెళ్లి అంబేద్కర్ విగ్రహనికి మాల వేసి చేనేత వస్త్రాలను ధరించాలి చేనేత కార్మికులను ఆదుకోవాలనే నినాదం తో కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు సిల్క్ సబ్సిడీ, త్రిఫ్ట్ పథకం, చేనేత చేయుత జియో ట్యాక్ ద్వారా నెలకు 3000 చొప్పున, పథకాలు చేనేతలకు నేరుగా అకౌంట్లో వేసేవారు, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చార పై ఉన్న పథకాలు నిలిపివేయడం జరిగిందని. ఈ పథకాలు గురించి పై అధికారుల తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పై ఉన్న పథకాలను కొనసాగించి చేనేతలను ఆదుకోవాలని అయిజ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బస్వరాజు, జగన్నాథ్, రాణా, చిన్న వెంకటేష్, తులసిరామ్, జంబయ్య, శంకర్, తిమ్మాప్ప, శేఖర్, తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## లోకల్ సిటీ బస్సు ప్రారంభం

- మర్రికుంట నుంచి బాలానగర్ వరకు స్వయంగా బస్సు నడిపిన ఎమ్మెల్యే
- ప్రతి గ్రామానికి బస్సు వచ్చే విధంగా కృషి చేస్తాం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు7 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మెడికల్ కాలేజ్ నుంచి గోపాల్‌పేట వరకు లోకల్ సిటీ బస్సును ప్రారంభించారు, ప్రాంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సాకారంతో మూడు బస్సులు మంజూరు అయ్యాయి. మొదటి విడతగా 1 బస్సును ఇవ్వగా మరో 2 బస్సులు రాబోతున్నాయి రాజపేటనుండిపానల్‌గల్ వరకు, చిట్యాల నుండి శ్రీనివాసపురం వరకు బస్సులో నడపలన్నారు, వనపర్తి ఆర్టీసీ డిపో చాలా చరిత్ర ఉంది, ఆనాటి నిజాం కాలంలోనే వనపర్తి కి డిపో కేటాయించారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి బస్సు వచ్చే విధంగా అదనంగా మరో 30 బస్సులను నడిపే విధంగా కృషి చేస్తాం అని మాట్లాడారు. ఒక ఎమ్మెల్యే హంగు ఆర్భాటం లేకుండా ఎమ్మెల్యేను అనే అహంభావం లేకుండా ప్రజానికంతో సామాన్యుడిలా కలిసిపోయాడు. విద్యార్థుల ఉద్యోగులప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలో సిటీబస్సులో ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తించి పట్టణంలోని లోకల్ సర్వీసును ప్రారంభించారు అంటే ఏదో రిబ్బన్ కట్ చేసి వెళ్ళిపోలేదు ఆయనా పట్టణంలో 10 కిలోమీటర్ల బస్సును డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లారు. ఎమ్మెల్యే డ్రైవింగ్ చేస్తున్నాడన్న విషయం తెలిసి ఎమ్మెల్యేలను చూసేందుకు పట్టణవాసులు, ప్రజలు ఎగబడి పోయారు. ప్రజల కష్టాలుతెలిసిన వ్యక్తివనపర్తి ఎమ్మెల్యేగా రావడం వనపర్తి నియోజకవర్గా ప్రజలు హర్షా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ భాష నాయక్, పట్టణ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- మహబూబ్‌గర్ కలెక్టర్ విజయేంద్రబోయి

**రాజాపూర్, ఆగస్టు 07 ప్రభాతవార్త:** తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయంద్రిబోయి సూచించారు. రాజాపూర్ మండలంలో తిరుమలాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మురికి కాలువలు, నీటిని నిల్వ ఉండే ప్రాంతాలను క్లీనింగ్ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

**కల్వకుర్తి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి మున్సిపాలిటి అభివృద్ధికి పాటు పడుతామని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థ పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 21 ఇందిర నగర్ కాలనీలోవార్డు కాంగ్రెస్ నాయకులతోకలిసి బృంగి ఆనంద్‌కుమార్ పర్యటించారు. ఇందిరనగర్‌లోని 20,21వ వార్డుల్లో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషిచేస్తానన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్లను త్వరితగతిన నిర్మాణానికి చేపట్టాల్సిన అంశాలను ఆయన చర్చించారు. కాలనీల్లో సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ప్రజలు ఉన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

**అడ్డాకుల, ఆగస్టు 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొనకల్ గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఐదు మంది ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడికెళ్లిన తమ సర్వీస్ సేవలను ప్రజల మదిలో ఉండేటట్లు పని చేయాలని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల ఉత్తమమైన సేవలందించి విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోని రూపుదిద్దుకుంటుందని మాజీ ఎంపిపి నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో పది సంవత్సరాలపైగా పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను విద్యార్థులు తమ గుండెల్లో చిరకాలం గుర్తుంచుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులు చదువుతోపాటు మంచి క్రమశిణ కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, శ్యామ్, వాణి, శ్రీనివాసులు, ఆంజనేయులు, హెచ్ఎం వెంకటేష్, ఉపాధ్యాయ బృందం జగదీష్, లింగారెడ్డి, సలీం, జనార్ధన్, రవినాయక్, జాకీర్‌భాష, అంగన్‌వాడి టీచర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఇటిక్యాల ఆగష్టు 7 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం లోని ఉండవెల్లి మండలం మానవపాడు మండలంలోని 143 మంది మహిళా లబ్ధిదారులకు బుధవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రెవిన్యూ అధికారులతో కలిసి కళ్యాణ లక్ష్మి.షాద్ ముబారక్ చెక్కులను మహిళ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉండవల్లి మండలంలో 68 మందికి 68 లక్షల 7 వేల 8 వందల 88 రూపాయల విలువగల చెక్కులు. అలాగే మానవపాడు మండలంలోని 75 మందికి 75 లక్షల 8 వేల 700 రూపాయల విలువగల చెక్కులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా అలంపూర్ మండలం కశాపురం గ్రామానినఇ చెందిన మైథిల్ ఆపరేషన్ కొరకు 6 లక్షల రూపాయల ఎల్ ఓసి కాపీని. అలాగే ఐజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన విశాల్ ఆపరేషన్ కొరకు 2 లక్షల రూపాయల ఎల్‌ఓసి కాపీని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. అదేవిధంగా పుల్లూరు గ్రామానికి చెందిన నారాయణ, ఆశోక్ అనారోగ్యంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని బాధితులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని. పుల్లూరు గ్రామానికి చెందిన గాంధీ మహేశ్వరిలు ప్రమాదానికి గురై మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే విజయుడు పరామర్శించి వారికి మెరుగైన వాద్యం అందించాలని డాక్టర్లనుకోరారు. కార్యాక్రమంలో మాజీ ఎంపీపీ కోట్ల అశోక్‌రెడ్డి, నాయకులు శేషిరెడ్డి, రఘురెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవి, మద్దిలేటి, కృష్ణ, విశ్వనాథ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సమస్యకు స్పందించిన మాజీ డైరెక్టర్

**పెబ్బేర్ టౌన్ ఆగష్టు 7 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని గల చెలిమిల్ల 5వ వార్డ్‌కు చెందిన ప్రాథమిక పాఠశాల ఆవరణలో గత కొన్ని నెలలుగా నెలకొని వున్న మురుగు గుంట సమస్య వల్ల విద్యార్థులు ఇబ్బందుల పాలు అవుతున్నారు, ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నేతల దృష్టికి హెడ్ మాస్టర్ నారాయణ తీసుకువెళ్లగా మాజీ డెరెక్టర్ రాములు తన సొంత ఖర్చులతో సమస్య పరిష్కరించారు, ఇట్టి సమస్యను తీర్చినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య గౌడ్, ఎండి సలీమ్, శివ, బి శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి

**కొల్లాపూర్, ఆగస్టు 07 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులను గుర్తించి వారికి కావాల్సిన సంక్షేమ పథకాలు అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, కోడేరు మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి పథకంలో అర్హులైన 200ల మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ మండల కార్యాలయాలకు కళ్యాణలక్ష్మి పనుల నిమి త్తం వచ్చేప్రజలనుఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా రెవెన్యూ అధికారులు చూసుకోవాలని, ఇంకా ఏమైనా ఫైల్స్ పెండింగ్‌లో ఉంటే వాటిమీద కూడా అధికారులు త్వరగా విచారణ చేసి పంపించాలని అధికారులకుసూచించారు. కార్యక్రమంలోకొల్లాపూర్ ఆర్డీఓ నాగరాజు, తహసిల్దార్ విష్ణువర్ధన్‌రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మేకల రమ్య, నాగరాజు, ఇతర మున్సిపల్ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 07 ప్రభాతవార్త:** మార్కెట్ ట్రెండ్‌ననుసరించి చేనేత కార్మికులు వైవిధ్యమైన చేనేత వస్త్రాలు ఉత్పత్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత చేనేత నడక నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చేనేత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని, చేనేత రంగ వస్త్రాలకు పట్టణాలలో, ఇతర దేశాలలో మంచి ఆదరణ ఉందని తెలిపారు. రాష్ట్రంలో నారాయణపేట, గద్వాల, పోచంపల్లి నుంచి ఉత్పత్తి చేసిన వస్త్రాలు ప్రసిద్ధి గాంచిన విషయం కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులకు అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. చేనేత కార్మికులు జిల్లాలో దేవరకద్ర, అమిస్తాపూర్‌లో బ్లాంకెట్‌లు తయారీ చేస్తారని, వాటి మార్కెటింగ్‌కు రాష్ట్ర చేనేత శాఖ అధికారుల ద్వారా మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత కార్మికులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 8 మంది సీనియర్ చేనేత కార్మికులను కలెక్టర్ శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి సర్టిఫికెట్‌లు, మెమెంటోలు ప్రధానంచేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ రవిందర్, చేనేత, జౌళిశాఖ అభివృద్ధి అధికారి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే ప్రజా పరిపాలన

స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి



బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**బిజినపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** ప్రజా పరిపాలనలో సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందాలంటే అధికారులు, నాయకులు ప్రజలు భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే డా. రాజేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే డా.రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే అధికారులు, నాయకులు ప్రజలలో నిత్య పని చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేసుకుంటూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగి పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయాలని, పచ్చని చెట్లే ప్రగతికి మెట్లని ఈ కార్యక్రమం ఐదు రోజులే కాకుండా నిరంతరం కొనసాగించాలని కోరారు. అన్ని గ్రామాలలో ప్రత్యేకంగా నిర్వహించి పారిశుద్ధ్య గ్రామాలుగా తీర్చిదిద్దాలని, ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రమాదేవి, తహసిల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ కతలప్ప, ఎంపిఈఓ నరసింహులు, ఏఓ నీతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు అమృత్‌రెడ్డి, అవంతి, తిరుపతయ్య, రామ్‌చందర్, బాలరాజ్, నాయకులు కెటి తిరుపతయ్య, వెంకటస్వామి, మిద్దె రాములు, ముక్తార్, గోవిందు, రామకృష్ణ, మాజీ జడ్పీటిసి పరశురాములు, బంగారి పర్వతాలు, వీరేందర్, నజీర్, శ్రీనివాస్‌రెడ్డి, నగేష్, హరీష్‌రెడ్డి, అంజి, కత్తె ఈశ్వర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి డి.కిరణ్

**అమరచింత ఆగష్టు7 ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని జి.ఎస్ భవన్లో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ ప్రవేశికను తొలగించాలనే నిర్ణయాన్ని ఎస్.సి.ఈ.ఆర్.టి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 3,6 తరగతుల పాఠ్య పుస్తకాలపై ఉన్నరాజ్యాంగ ప్రావేశికను తొలగించాలని ఎస్.సి.ఈ.ఆర్.టి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. భారత రాజ్యాంగ ప్రవేశికను మన దేశాన్ని సర్వసత్తాక, సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య, రిపబ్లిక్‌గా ప్రకటించింది. దేశంలో నివసిస్తున్న పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం లభించేలా చూడడమే దీని లక్ష్యం దేశ ఐక్యత సమగ్రతను కాపాడాలని ప్రజల మధ్య సోదర భావాఇన్న పెంపొందించాలని రాజ్యాంగ ప్రవేశ కోరుతుంది. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ప్రవేశిక ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుండి కనుమరుగై పోయింది. ఈ సంవత్సరం ఎన్సీఈఆర్టీ జారీ చేసిన 3,6 తరగతులు చెందిన అనేక పాఠ్యపుస్తకాలలో ప్రవేశిక కనిపించడం లేదు ప్రధాన సబ్జెక్టులో భావిస్తున్న లాంగ్వేజెస్ పర్యావరణ అధ్యయనాలు వంటి కొన్ని పాఠ్య పుస్తకాలు నుండి ప్రవేశికను తొలగించారు. ఎన్సీఈఆర్టీ 2005-06, 2006-07 అన్నిమధ్య తరగతులకు చెందిన పాఠ్యపుస్తకాలను ప్రచురించింది. ఎన్.డి.ఏ ప్రభుత్వం 2020లో నూతన విద్యా విధానం తీసుకురావడంతో ప్రస్తుతం ఎన్సీఈఆర్టీ ఈ పుస్తకాలను సవరిస్తోంది. ఈ సంవత్సరం 3,6 తరగతుల కోసం నూతన పాఠ్యపుస్తకాలు విడుదల చేసింది. వీటి రూపకల్పనలో జాతీయ పాఠ్య ప్రణాళిక ప్రేమ్ వర్క్ ను కూడా దృష్టిలో పెట్టుకుంది. మూడవ తరగతి విషయానికొస్తే హిందీ ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ స్థానంలో తీసుకొచ్చిన వరల్డ్ అరౌండ్ వాచ్ పుస్తకాలలో దేనిలోనూ ప్రవేశికను ముద్రించలేదు. ఆరవ తరగతి పర్యావరణ అధ్యయనాలపై గతంలో మూడు పుస్తకాలు ఉండేవి వాటి స్థానంలో ఇప్పుడు ఒక్క పుస్తకాన్ని ముద్రించారు. దీనిలో కూడా ప్రవేశిక లేదు. కావున రాజ్యాంగానికి మౌలిక రూపమైన రాజ్యాంగ ప్రవేశికను పాఠ్యపుస్తకాల నుండి తొలగించడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవ, ఎం.ఆది, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్, సహాయ కార్యదర్శి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు మొగలి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**తెల్కపల్లి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్య సాధ్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.పద్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను, తల్లిపాలు ఇవ్వడానికి ప్రోత్సహించడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్‌వైజర్ కె.పద్మ, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.నిరంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భవతి కాన్పు అయిన వెంబడే మొదటగా వచ్చే లేత పసుపు పచ్చని పాలు ముర్రు పాలు అని వీటిని శిశువు పుట్టిన గంటలోపే తప్పనిసరిగా పట్టించాలని ఇలా పట్టించినట్లయితే ఆ బిడ్డకు జీవితాంతం ఏ రోగాల బారిన పడకుండా, వ్యాధి నిరోధక శక్తి పెరిగి అన్ని రోగాల నుండి రక్షణ ఇస్తుందని తెలిపారు. తల్లిపాలు కూడా తల్లికి బిడ్డకు ప్రేమ అనుబంధం పెరుగుతుంది. తల్లిపాలలో కల్తీ లేదని పైసా ఖర్చు లేకుండా బిడ్డకు పట్టించవచ్చని తెలిపారు. కేవలం ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అందులో బిడ్డకు సరిపోయిన మినరల్స్ వాటర్, విలువైన పోషకాలు అందుతాయి. ఆ తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇస్తూ అనుబంధ ఆహారం పాలామృతము, మనం ఇంట్లో తయారు చేసుకున్నపండ్ల గుచ్చు లాంటివి తినిపించాలని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తలులలకు గర్భాశయ క్యాన్సర్లు, రొమ్ము క్యాన్సర్ రాదని తల్లులు నాజూగ్గా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల భాస్కర్, వివిధ సెంటర్ల అంగన్‌వాడి ఉపాధ్యాయులు అక్తరీ, లక్ష్మి, చంద్రకళ, రామచంద్రమ్మ, రాధ, తల్లులు మమత, రజిత, మాధవి, భాగ్య, దేనా, జె.శివలీల, నాగలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

## న్యాయవాదులపై పోలీసుల దాడి అమానుషం

- కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**కల్వకుర్తి, ఆగస్టు07 ప్రభాతవార్త:** న్యాయవాదులపై పోలీసులు దాడి చేయడం అమానుషమని కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ కోర్టులో పనిచేస్తున్న అమృతరావు, జి.కవితరావు న్యాయవాద దంపతులపై పోలీసులు దాడి చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం కల్వకుర్తి కోర్టులో న్యాయ వాదులు విధులు బహిష్కరించారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం బహిష్కరించి పోలీస్ చర్యను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రోజు ఎక్కడో ఒక దగ్గర విధుల్లో ఉన్న న్యాయవాదులపై భౌతిక దాడులు చేయడం పరిపాటిగా మారిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారి పట్ల ప్రభుత్వం ఉదాసీనతగా వ్యవహరించడం వల్ల న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. న్యాయవాదుల రక్షణకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ఏర్పాటు చేయాలని న్యాయవాదులుడిమాండ్ చేశారు. నిరసన తెలిపిన న్యాయవాదులు కే.వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఏ.వెంకటేశ్వర్ రావు, భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జమీల్, వెంకటేష్, నాగరాజు, రాంగోపాల్ తదితరులు ఉన్నారు.

## కొప్పునూరులో స్వచ్ఛదనం పచ్చదనం

**చిన్నంబావి, ఆగస్టు 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కొప్పునూరు గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో బుధవారం చెట్లు నాటారు. చెట్లను పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని అధికారులు అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ ఇక్బాల్, పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఏఈఓ యుగంధర్, హైస్కూల్ హెచ్ఎం, అంగన్‌వాడి టీచర్లు, బుక్ కీపర్లు, మహిళా సంఘాల లీడర్లు, ఎంపి డబ్ల్యు వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## గద్వాల పాలిటెక్నిక్‌లో ప్రవేశాలు

**గద్వాల ఆగష్టు 7 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఇంజనీరింగ్ డిప్లొమా మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగు డిప్లమాలో ప్రవేశం కొరకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నట్లు గవర్నమెంటు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సి పాస్ అయి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, దరఖాస్తు స్వీకరించు తేది ఈ నెల 8వ తేది నుండి 11 వరకు ఈ నెల 12న స్పాట్ అడ్మిషన్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్స్ సుధారాణి 8639166194, శ్రీనివాస్ 9949479427 సంప్రదించగలరు.

## తల్లిపాలు పట్టించి పిల్లలకు శక్తినిద్దాం

**ఇటిక్యాల ఆగష్టు7 ప్రభాతవార్త:** బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించి పిల్లలకు శక్తినిద్దామని తల్లిపాల వల్ల బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివని పంచాయితీ కార్యదర్శి హారిక అంగన్‌వాడి టీచర్ సుల్తానా గర్భిణీ, బాలింతలకు వివరించారు. బుధవారం మండల పరిధిలోని మొగలి రావల్ చెరువు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతపై వివరిస్తూ తల్లి పాల బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అలాగే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లులకు కలిగే లాభాలు. అలాగే బిడ్డకు కలిగే ప్రయోజనాలపై గర్భిణీ బాలింతలకు వాటి ప్రాధాన్యత పై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హారిక అంగన్వాడి టీచర్ సుల్తానా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అంగన్వాడీ ఆయా ఆశా కార్యకర్త మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యేకు అభినందనలు

**పెబ్బేరు టౌన్ ఆగష్టు 7 ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు జిల్లా పరిషత్ హై స్కూల్ ను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దత్తత తీసుకుంటున్నట్లు తెలపడంతో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ హర్ష వ్యక్తం చేశారు. చిన్నప్పుడు నుంచి ప్రభుత్వ పాఠశాలలోని చదువుతూ ఇంటర్ కుడా అక్కడ చదువుకున్న పాఠశాలను ఎమ్మెల్యే దత్తత తీసుకోవడంతో ఆయన పెబ్బేరు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల తరపున అభినందనలు తెలిపారు.

## పెబ్బేర్‌లో స్వచ్ఛదనం -పచ్చదనం

**పెబ్బేర్ టౌన్ ఆగష్టు7 ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ పెబ్బేర్ మున్సిపాలిటీలో పర్యటించి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ముందుగా అయ్యవారిపల్లిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను పర్యవేక్షించారు. మొక్కలు బాగా నాటాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పెబ్బేర్ మున్సిపాలిటీలో అంబేద్కర్ పార్క్ వద్ద చెత్త తొలగింపు పనులను పర్యవేక్షించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాల్ పెయింటింగ్ పరిశీలించారు. పెబ్బేర్ ఎంపీడీఓ, ఎంపీఓ, మున్సిపల్ అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం వక్స్ ఆస్తులకు వ్యతిరేకం

**వనపర్తి టౌన్ ఆగష్టు 7 ప్రభాతవార్త :** భారతదేశంలో అత్యధిక ఆస్తులు కలిగిన సంస్థల్లో వక్స్ బోర్డు మూడో స్థానంలో ఉంది సంస్కరణల పేరిట సవరణలు చేస్తూ వక్స్ బోర్డు హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం బోర్డు యొక్క అధికారాలు తగ్గించడం కోసమే ప్రయత్నం తప్ప దీని వల్ల ముస్లింలకు ఒరిగేదేమీ లేదు దేశంలో ఎక్కువ ఆస్తులు ఉన్న సంస్థ లక్షల ఆస్తులు లక్షల కోట్ల సంపద ఉన్నందువల్ల కేంద్ర ప్రభుత్వం దీనిపై కన్నెసింది. 30 వక్స్ బోర్డులు 53 వేల ఆస్తులు 3 లక్షల ఆస్తులతో 4 లక్షల ఎకరాలతో 8 లక్షల 72 వేల స్థిరాస్తులు 9 లక్షల 40 వేల ఎకరాలు లక్ష 20 వేల కోట్లు ఏటా 12 వేల కోట్ల ఆదాయం రావాల్సిన బోర్డు కేవలం 200 వందల కోట్ల ఆదాయానికి పరిమితమైంది. వక్స్ సెక్షన్-3 మార్పున కేంద్రం రంగం సిద్ధం చేసింది దీనివల్ల బోర్డు ఆస్తుల నిర్వహణ హక్కులను కోల్పోతుంది. భారతదేశంలో అత్యధిక ఆస్తులు ఉత్తరప్రదేశ్లో ఉన్నాయి సున్నీ బోర్డుకు 2 లక్షల కోట్లపైగా ఆస్తులు షియా బోర్డుకు 15 వేల 386 కోట్ల ఆస్తులు తెలంగాణలో 77 వేల ఎకరాలు ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశంలో లక్షల కోట్లలో బోర్డుకు ఆస్తులు ఉన్నాయి ఉన్న అధికారులను పరిమితం చేసి బోర్డును నిర్వీర్యం చేస్తే రాజ్యాంగం మనకు కల్పించిన మత స్వేచ్ఛ హక్కును ఉల్లంఘించడం అవుతుంది కేంద్ర క్యాబినెట్ బేటిలో 44 సవరణలతో ప్రతిపాదించిన వక్స్ బోర్డు బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు.

## ఏంఎల్‌ఎచ్‌పి వైద్యులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**గద్వాల, ఆగష్టు 7, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలో కూడా నేషనల్ హెల్త్ మిషన్ కింద పల్లె దవాఖానాల్లో మిడిల్ ప్రొవైడ్ డాక్టర్లు గా పనిచేస్తున్న ఏంఎల్ఎచ్ పిఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత ఈ ఎస్ఐ పిఎఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని ఏఐటియుసి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు డిమాండ్ చేశారు . జోగులాంబ గద్వాల జిల్లా ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన వారి జాబ్ , చాట్ ప్రకారం మాత్రమే డ్యూటీలు కేటాయించాలని అదనపు పనులు కేటాయించరా దని పేర్కొన్నారు .ఎంఎల్ఎచ్ పి వైద్యలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఏంఎల్ఎచ్ పి.డాక్ పల్లె దవాఖానలో ఓపి చేసే వైద్యులుగా నియమించుకుని 12 రకాల వైద్య సేవాలతో పాటు 14 రకాల కేంద్ర ప్రభుత్వ విధులను కూడా విరితో చేయిస్తున్న కూడా ఇతర ఉద్యోగులతో సమాన జీతాలు ఇవ్వడం లేదన్నారు. ఇక్కడ కూడా శ్రమదోపిడీ జరుగుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీం కోర్ట్ ఆదేశాలు ఇచ్చిన అమలు చేయడం లేదన్నారు .పల్లె దవాఖనలతో పాటు ఇతర పనులు చేసినా 29 వేలు జీతం ఇస్తున్నారన్నారని వీరికి వెంటనే 45 వేల రూపాయల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు .వీరికే హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించకపోతే ప్రజారోగ్యం ఎలా బాగుపడుతుందని ప్రశ్నించారు .ఎం ఎలహెచ్ పి మిడిల్ ప్రొవైడ్ డాక్టర్లుగా అనేక ఇబ్బందులను గురువుతూ ఎక్కడ ఏ గ్రామాలకు పంపిన వెళ్లి వైద్య సౌకర్యాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు వీరికి పని చేసే చోట ఎలాంటి సౌకర్యాలు కూడా కల్పించకపోవడం సరైనది కాదని తెలిపారు .మారుమూల గ్రామాల్లో పేద ప్రజలకు అనేక సేవలందిస్తున్న ఇలాంటి ఎమ్మెల్యే హెచ్ పిమిడ్ ప్రొవైడ్ డాక్టర్లను ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు .అనంతరం సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కన్వానర్ గా శివతేజ, కో కన్వీనర్లుగా రేణుక, నందకుమార్, హేమావతిని ఎన్నుకోగాఅడ్వైజర్స్ ఆ సుజాత ,శివకుమార్ ,రోజలీలను సభ్యులుగా అజిత్ కుమార్ వెంకటేశ్వరి శ్వేత శిరీష శైలజ శిరిష ప్రేమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తదితరులు పాల్గొన్నారు .

## పల్లె తిరుపతి జన్మదిన వేడుకలు

**రాజాపూర్, ఆగస్టు 07 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల ఆటో యూనియన్ అధ్యక్షులు పల్లె తిరుపతి జన్మదిన వేడుకలు బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆటో యూనియన్ సభ్యులు రాజాపూర్ ముఖ్యకూడలిలో కేక్ కట్‌చేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.